క్లుప్తంగా

ఆదిత్యుని సన్నిధిలో జీఎస్టీ జాయింట్ కమిషనర్



రామకోటేశ్వరరావుకు జ్ఞాపిక అందజేస్తున్న సాందీప్‌శర్మ

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామిని రాష్ట్ర జీఎస్టీ జాయింట్ కమిషనర్ పి.రామకోటేశ్వరరావు కుటుంబసమేతంగా శని వారం దర్శించుకున్నారు.ఆలయ సంప్ర దాయం ప్రకారం అధికార సిబ్బంది, అర్చకులు గౌరవ స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. అర్చకులు ఇప్పిలి సాందీప్‌శర్మ ఆలయ విశిష్టతను వివరించారు. కార్యక్రమం లో జిల్లా జీఎస్టీ అధికారులు, అర్చకులు ఇప్పిలి సాందీప్‌శర్మ, ఫణీంద్ర శర్మ పాల్గొన్నారు.

మాజీ మంత్రి ధర్మాన పరామర్శ



రామనారాయణ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): మున్సిపల్ మాజీ కౌన్సిలర్, రిటైర్డ్ మెడికల్ అండ్ హెల్త్ సూప రింటెంట్ రామనారాయణ (86) మృతిచెంద డంతో మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు నివాళులర్పించారు. ఆయన మనవడు భర ద్వాజ్ వైఎస్సార్‌సీపీ యువజన విభాగం పట్టణ విభాగం అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. రామనారాయణ 2000లో కౌన్సిలర్‌గా పోటీ చేసి ఒక్క ఓటుతో గెలుపొందిన వ్యక్తిగా గుర్తిం పు పొందారు. ధర్మానతో పాటు వైఎస్సార్‌సీపీ పార్టీ నాయకులు డాక్టర్ శ్రీనివాస పట్నాయక్, ఎంఏ బేగ్, ఎంఏ రఫీ, భైరి మురళి, జలగడు గుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. రిటైర్డ్ తహశీల్దార్, మాజీ శ్రీశయన కార్పొరేషన్ చైర్మన్ డి.పి దేవ్ ఇటీవల అస్వస్థతకు గురికావ డంతో మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు పరామర్శించారు.

గార: మండల పరిధిలోని కె.మత్స్యలేశం గ్రామానికి చెందిన మైలపల్లి మహాలక్ష్మి ఇటీ వల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు శనివారం పరామర్శించారు. గార గ్రామానికి చెందిన యాగాటి అప్పారావు, తూలుగుకు చెం దిన తాన్నె చిట్టెమ్మ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘురామ్, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముంజేటి కృష్ణమూర్తి, అరవల రామకృష్ణ, కొయ్యాన నాగభూషణం, మార్పు దుర్గాప్ర సాద్, పిట్ట రమణ, గుజ్జల అప్పలరాజు తది తరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కిరణ్ పరామర్శ



పరామర్శలో పాల్గొన్న గొర్లె కిరణ్‌కుమార్

రణస్థలం: లావేరు మండలం తాళ్లవలసలో బూత్ కమిటీ అధ్యక్షుడు మీసాల శ్రీనివాస రావు అమ్మమ్మ, బుడుమూరులో కింతలి గోపా లరావు బంధువు బొడ్డ గోవిందరాజులు ఇటీ వల మృతి చెందారు. ఆయా కుటుంబాలను ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ శని వారం పరామర్శించారు. లోపెంట గ్రామ సర్పంచ్ నాయన పైడయ్య రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న కారణంగా వారి స్వగృహంలో పరామర్శించి కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్య క్షుడు బొంతు సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, ఎంపీ టీసీల సంఘం అధ్యక్షుడు జగ్గురోతు తవిటినా యుడు, వైస్ ఎంపీపీ అలుపన నారాయణరెడ్డి, రాష్ట్ర ఎస్సీ విభాగం జాయింట్ సెక్రటరీ పెయ్యల లక్ష్మణరావు, నాయకులు దేశెట్టి తిరు పతిరావు, యాగాటి ఆదినారాయణ, కొన్ని పరసయ్య, పెదనాయని చిట్టిబాబు, బొడ్డ రవిబాబు తదితరులు పాల్గొన్నారు. రణస్థలం మండలం పైడిభీమవరంలో ఎచ్చెర్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లంకలపల్లి ప్రసాదరావు కుమారుడు చెందడంతో పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మునకాల దుర్గారావు, నాయకులు పిల్ల ఆనంద పాత్రుడు, డొప్ప రాము, లంకలపల్లి మహేష్ పాల్గొన్నారు.

బీమా పథకాలపై అవగాహన అవసరం



చెక్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం రూరల్: ప్రభుత్వ బీమా పథకాలపై ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పిలుపు నిచ్చారు. కల్లేపల్లి గ్రామంలోని ఏపీజీవీబీ బ్రాంచి ప్రాంగణంలో ఇన్సూరెన్స్ పాలసీపై అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగు నరేంద్రకుమార్, మూకళ్ల జయానంద్, మూకళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తగ్గిన బేరాలు.. డ్రైవర్ల గగ్గోలు!



రణస్థలంలోని భద్రకాళీ మ్యాక్సీ క్యాబ్ స్టాండ్‌లోనే నిలిచిపోయిన క్యాబ్‌లు

- మహిళలకు ఉచిత బస్సు అమలుతో ప్రైవేటు వాహన డ్రైవర్ల బతుకులు కుదేల్
- రోడ్డున పడిన ఆటో, క్యాబ్ డ్రైవర్ల కుటుంబాలు
- దారుణంగా హైవే సర్వీస్ క్యాబ్ డ్రైవర్ల పరిస్థితి
- ఫైనాన్స్ కట్టలేక అవస్థలు
- అమలుకాని చంద్రబాబు రూ.15 వేలు సాయం

రణస్థలం : కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం (మహిళలకు ఉచిత బస్సు) డ్రైవర్ల పొట్ట కొడుతోంది. ఆటో, క్యాబ్, ట్యాక్సీ, జీపు డ్రైవర్ల కుటుంబాల జీవనాధారంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఒక్క ఎచ్చెర్ల నియోజకవర్గంలోనే 1600 పైచిలుకు ఆటోలు, 150 క్యాబ్‌లు, 50 జీపులు ఉన్నాయి. దాదాపు అన్నింటికీ బేరాలు లేక, ఫైనాన్స్‌లు కట్టలేక లబోదిబోమంటున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కొత్త ఆటో కొనాలన్నా భయపడిపోయే రోజులు వచ్చాయి. ఇప్పటికే కూటమి ప్రభుత్వం వచ్చాక వలంటీర్లు, ఇంటింటికీ రేషన్ సరఫరా చేసే వాహనదారులు ఉపాధి కోల్పోయిన సంగతి తెలిసిందే.

కుటుంబ పోషణ ఎలా?

ఆటోడ్రైవర్ల ఆదాయం పూర్తిగా పడిపోయి చేసిన అప్పులు తీర్చలేక, కుటుంబ పోషించలేక మానసిక ఆందోళన గురవుతున్నారు. ముఖ్యంగా పట్టణం, హైవేలు, గ్రామీణ రహదారుల్లో నడిచే ఉచిత బస్సు వల్ల వేలాది మంది డ్రైవర్ల జీవితాలు రోడ్డున పడు తున్నాయి. స్త్రీ శక్తి పథకం అమలు చేసిన వెంటనే ఆటో, క్యాబ్, జీరు ఇలా ఇతర ప్రయాణికులను నడిపే డ్రైవర్లకు ఏటా రూ.15వేలు ఆర్థిక సహాయం చేస్తామన్న హామీపై ఇంతవరకు ప్రకటన విడుదల చేయకపోవడంపై డ్రైవర్లు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికే 18 శాతం జీఎస్టీతో ఆటో విడి భాగాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, ప్రత్యా మ్నాయంగా రుణాలు ఇప్పిస్తామని ప్రకటనకు దిక్కులేదని డ్రైవర్లు బహిరంగంగానే విమర్శిస్తు న్నారు.

చేయూతనిస్తేనే మనుగడ..

స్త్రీ శక్తి పథకం కొనసాగిస్తే తమ కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని డ్రైవర్లు అంటున్నారు. డ్రైవర్లకు ఇచ్చిన హామీలు అమలు చేసేలా కార్యాచరణ రూపొందించాలని కోరుతున్నారు. డ్రైవర్ల కుటుంబ రక్షణకు పి.ఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్‌తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు, చదువుకున్న అర్హులైన ఆటో డ్రైవర్లకు ఆర్టీసీలో కండక్టర్లు డ్రైవర్లు, మెకానిక్‌ల ఉద్యోగాలు, కొత్త ఆటో కొనుగోలుకు జాతీయ బ్యాంకుల నుంచి కనీసం 5శాతం వడ్డీతో రుణాలు మంజూరు, సహజ మరణానికి రూ.5 లక్షలు చంద్రన్న బీమా రూ.10 లక్షలు వెంటనే వర్తింపు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

భరోసా కల్పించాలి



స్త్రీ శక్తి పథకం వల్ల మహిళలు ఆటోలకు రాకపోవడం వల్ల బేరాలు లేక ఫైనాన్స్ కట్టలే కపోతున్నాం. ఇదే పరిస్థితి కొనసాగితే కుటుంబాలతో ఎలా బతకాలో తెలియడం లేదు. ప్రభుత్వం స్పందించి డ్రైవర్లను ఆదుకోవాలి.

– గొర్లె లక్ష్మణరావు, మహాలక్ష్మి తల్లి ఆటో యూనియన్ అధ్యక్షుడు, రణస్థలం

ఆదుకోవాలి..



ఆటో డ్రైవర్లకు చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేసి కుటుంబాలను ఆదుకో వాలి. ఏటా రూ. 15000 ఇస్తామన్నా హామీని తక్షణమే అమలు చేయాలి. డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించాలి.

– ఎస్.లక్ష్మణ, కోటమ్మతల్లి ఆటో యూనియన్ అధ్యక్షుడు, రణస్థలం

అంతా అగమ్యగోచరం..



భద్రకాళీ మ్యాక్సీ స్టాండ్‌లో 37 క్యాబ్‌లు ఉన్నాయి. ప్రతి రోజు ఉదయం 5 నుంచి రాత్రి 11 గంటల వరకు విశా ఖపట్నం, శ్రీకాకుళం సర్వీసులు చేసే వాళ్లం. ఒక ట్రిప్పు విశాఖపట్నం వెళితే రూ.1200 వరకు వచ్చేది. డీజిల్ పోగా 500 మిగిలేది. ప్రస్తుతం డీజిల్ డబ్బులు కూడా రావడం లేదు. ఈఎంఐలు కట్టలేక ఆందోళనలో ఉన్నాం.

– బాణాల సూర్యనారాయణ, భద్రకాళి మ్యాక్సీ క్యాబ్ యూనియన్ ప్రెసిడెంట్, రణస్థలం

ఎమ్మెస్సీ విద్యార్థులకు ఓరియంటేషన్ కోర్సు



బయోటెక్నాలజీ ప్రాక్టికల్స్‌లో విద్యార్థులు

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ పురు షుల డిగ్రీ కళాశాలలో సెంటర్ ఫర్ అప్లయిడ్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో ఎమ్మెస్సీ మెడికల్ బయో టెక్నాలజీ కోర్సులో చేరాలనుకునేవారికి 15 రోజులపాటు ఓరియంటేషన్ కోర్సు నిర్వహిం చాలని నిర్ణయించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కణితి శ్రీరాములు, అప్లయిడ్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ ఎం.ప్రదీప్ పేర్కొన్నారు. శనివారం వారు మాట్లా డుతూ ఈ నెల 25 నుంచి ప్రతి రోజు ఉదయం 10.30 నుంచి 12.30 గంటల వరకు తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. బయోటెక్నాలజీ, మెడి కల్ బయోటెక్నాలజీ ఆవశ్యకత, వైద్యరంగంలో భవిష్యత్ అవసరాలపై అవగాహన కల్పిస్తామ న్నారు. ఈ కోర్సుకు సంబంధించి ఇప్పటికే పలు ఆస్పత్రులతో ఒప్పందం కుదుర్చుకున్నామని చెప్పారు. లైఫ్ సైన్సెస్‌లో డిగ్రీ పూర్తి చేసి, పీజీసెట్ క్వాలిఫై అయినా/అవకపోయినా, స్పాట్ అడ్మిషన్ ఆసక్తి కలిగిన విద్యార్థులైనా కళాశాల అప్లైడ్ సైన్సెస్/బయోటెక్నాలజీ విభాగాన్ని నేరుగా సంప్ర దించాలని కోరారు. పూర్తి వివరాలకు 85559 11961 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

ముగిసిన ప్రవచనాలు



చిద్రూపానంద సరస్వతిని సత్కరిస్తున్న చిన్మయ మిషన్ సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని బాపూజీ కళామంది ర్‌లో చిన్మయ మిషన్ శ్రీకాకుళం శాఖ ఆధ్వర్యంలో మహాభారతంలోని శాంతిపర్వంపై జరుగుతున్న ఆధ్యాత్మిక ప్రవచనాలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఢిల్లీ చిన్మయ మిషన్, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు స్వామి చిద్రూపానంద సరస్వతి మాట్లాడుతూ మోక్షపర్వంలో ధర్మరాజుకు భీష్ముడు వివరించిన భృగు భరద్వాజ సంవాదం, కృష్ణ ఉగ్రసేన సంవాదంలో నారదుని కోసం శ్రీకృష్ణుడు చెప్పిన విషయాలను వివరించారు. అనంతరం చిన్మయమిషన్ సభ్యులు స్వామీజీని సత్కరించారు. కార్యక్రమంలో స్వామి పరాత్మానంద సరస్వతి, అం ధవరపు ప్రసాద్, నిష్టల నరసింహమూర్తి, మోహన రావు, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

దళితుల ఐక్యతకు కృషి



ఎస్సీసెల్ విభాగం రాష్ట్ర అధ్యక్షులను సత్కరిస్తున్న పొన్నాడ రుషి

శ్రీకాకుళం (పీఎస్ కాలనీ): జిల్లాలో దళితులందరిని ఏకతాటిపైకి తీసుకొచ్చి వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పార్టీ ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు పొన్నాడ రుషి అన్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు టి.జె.ఆర్.సుధాకర్‌బాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి, మాదిగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కనకారావులను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి స్థానిక సమస్యలను వివ రించినట్లు తెలిపారు.

ఆంధ్రకేసరి పోరాటం స్ఫూర్తిదాయకం



టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న కమిటీ ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం స్ఫూర్తిదాయకమని వక్తలు పేర్కొన్నారు. టంగుటూరి ప్రకాశంపంతులు 153వ జయంతి వేడుకలు శ్రీకాకుళం గాంధీ మం దిరం స్వాతంత్ర్య సమరయోధులు సంఘ సంస్క ర్తల స్మృతి వనంలో శనివారం ఘనంగా నిర్వహిం చారు. టంగుటూరి విగ్రహ సమర్పకులు మెట్ట గౌరీశంకర్‌తో పాటు మందిర ప్రతినిధుల బృందం టంగుటూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. కార్యక్రమంలో అనంతరం వావి లపల్లి జగన్నాథంనాయుడు, చౌదరి రాధాకృష్ణ, డాక్టర్ చింతాడ కృష్ణమోహన్, డాక్టర్ జామి భీమశం కర్, వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ కొంక్యాన ముర ళీధర్, గాంధీ మందిర ప్రతినిధులు నటుకుల మోహన్, పైడి హరనాథరావు, నిష్టల నరసింహామూ ర్తి, కొమ్ము రమణమూర్తి, నక్క శంకరరావు, పెంకి చైతన్యకుమార్, జి.నాగేశ్వరరావు, సుగంధం సంజీవ రావు, సువ్వారి రాజారావు, శాస్త్రి పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన



మాట్లాడుతున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి హరిబాబు

శ్రీకాకుళం పాతబస్టాండ్ : ఎస్సీ, ఎస్టీలపై దాడుల నివారణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు అన్నారు. శనివారం శ్రీకా కుళం శాంతినగర్ కాలనీలోని ఎస్సీ ఎస్టీ హాస్టల్లో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలపై దాడులు, 1955 ప్రజా పౌర హక్కులు, 1989 షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగల చట్టాలను వివరించారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయకపోతే ప్రైవేటు కంప్లయింట్ ద్వారా కోర్టులో దాఖలు చేయవచ్చన్నారు. పౌరహక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. కార్యక్రమం లో అడ్వకేట్ జి.ఇందిరా ప్రసాద్, డీసీపీఓ కె.వి.ర మణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఆర్.గడ్డెమ్మ, తహసీ ల్దార్ గణపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆరోగ్య తనిఖీలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

జి.సిగడాం: ఆనందపురం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఆదే శాల మేరకు బాల్య దశలోనే రక్తహీనతకు అడ్డు కట్ట వేయాలనే ఉద్దేశంతో వైద్యపరీక్షలు నిర్వహి స్తున్నట్లు వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ చిత్తిరి మోహన్, ఉపాధ్యాయులు ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శులు జాడ కిషోర్, రమేష్, ఎంఎల్‌హెచ్‌పీ కె.రమాదే వి, ఏఎన్ఎంలు ఎస్.చిన్నమ్మడు, వై.నాగమణి, యు.సుజాత, ఆశా కార్యకర్తలు సరస్వతి, లక్ష్మి పాల్గొన్నారు.

గురుమూర్తికి సత్కారం



అవార్డు అందుకున్న గురుమూర్తి

రణస్థలం : ఉద్దానం సాహితీ సాంస్కృతిక 7వ వార్షికోత్సవం సందర్భంగా రణస్థలం కళాకా రుడు బోనం గురుమూర్తి కుష్టు వ్యాధిగ్రస్తుడిగా అద్భుత ప్రదర్శన ఇవ్వడంతో నిర్వాహకులు అవార్డుతో సత్కరించారు.వజ్రపుకొత్తూరులోని కంబాలరాయుడుపేటలో శుక్రవారం రాత్రి ఈ జానపద కళా ప్రదర్శనలు జరిగాయి.

నేడు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

శ్రీకాకుళం అర్బన్: మట్టి వినాయకులను పూజి ద్దాం- పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం టూ లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యం లో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్ర మాన్ని చేపట్టనున్నట్లు క్లబ్ జోన్ చైర్మన్ పొన్నాడ రవికుమార్, క్లబ్ ఫౌండర్ నటుకుల మోహన్ శని వారం తెలిపారు. ఆదివారం రాగోలులోని దూసి రోడ్ కూడలి వద్ద మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. శ్రీకాకు ళం, పార్వతీపురం మన్యం జిల్లాల పర్యావరణ ఇంజినీర్ బి.కరుణశ్రీ హాజరుకానున్నారని పేర్కొ న్నారు.

పీజీటీ టాపర్‌గా ధర్మారావు



పట్నాన ధర్మారావు

జి.సిగడాం: డీఎస్సీ ఫలితాల్లో జి.సిగడాం మండలానికి చెందిన పలువురు సత్తాచా టారు. వాండ్రంగి గ్రామానికి చెందిన పట్నాన ధర్మారావు పీజీటీ(తెలుగు) విభాగంలో 85.5 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించాడు. స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) విభాగంలో 88.1 మార్కులతో జిల్లాలో రెండో ర్యాంకుతో మెరిశారు. ఆనంద పురం గ్రామానికి చెందిన గురుగుబిల్లి రాం బాబు ఎస్ఏ బయోలాజికల్ సైన్స్‌లో 88.57 మార్కులతో రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు, జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు. పెంట గ్రామానికి చెందిన గెడ్డాపు జానకిరామ్ స్కూల్ అసిస్టెంట్ తెలుగులో 83 మార్కులతో సత్తాచాటాడు.

కాలువలు కప్పేస్తున్నా కనిపించదా?



శ్రీకాకుళం నగరంలోని ఏపీహెచ్‌బీ కాలనీతో పాటు పలు కాలనీల్లో మురుగు కాలువలు మూతపడుతున్నాయి. భవన నిర్మాణాలు చేపట్టేవారు వ్యర్థాలను కాలువల్లోకి నెట్టేస్తుం డటంతో మురుగునీరు ముందుకెళ్లని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికా రులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు.

– శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ)

కుక్కల స్వైర విహారం



బాతువ-గెడ్డకంచరాం గ్రామాల్లో కుక్కల గుంపు



జగన్నాథవలస-జాడ గ్రామాల పరిధిలో సంచరిస్తున్న కుక్కలు

జి.సిగడాం : పల్లెల్లో కుక్కల తాకిడి ఎక్కువైంది. మం డల పరిధిలో సేతుభీమవరం, పెంట, నాగులవలస, మర్రివలస, బాతువ, గెడ్డకంచరాం, జి.సిగడాం, నడి మివలస, ఎందువ, జాడ, జగన్నాథవలస, ఆనందపు రం, సంతవురిటి, పాలఖండ్యాం,మెట్టవలస, వెం కయ్యపేట, డి.ఆర్.వలస గ్రామాల్లో కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తు న్నాయి. గుంపులుగా తిరుగుతూ కొన్నిసార్లు పాడి పశువులపై దాడి చేస్తున్నాయి. కుక్కల సంచారం ఎక్కువ కావడంతో చిన్నారులు, వృద్ధులు బయటకు రావాలంటనే భయపడుతున్నారు. ఇప్పటికైనా సం బంధిత అధికారులు స్పందించి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అమ్మన్నాయుడు

ఎచ్చెర్ల : అంగన్‌వాడీలకు వేతనాలను పెంచాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ అమ్మన్నా యుడు డిమాండ్ చేశారు. శనివారం ఎచ్చెర్లలోఅం గన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనాల పెంపు హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలన్నారు. సంక్షేమ పథ కాలను అంగన్‌వాడీలకు వర్తింపజేయాలని కోరారు. యాప్‌ల భారం తగ్గించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై.విజయలక్ష్మి, చంద్రమౌ ళి, కనకం, శారద, రాములమ్మ, సరస్వతి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

యూరియా నిల్వలపై ఆరా



చిల్లపేట రాజాంలో పై వుడ్ పరిశ్రమలో యూరియాను పరిశీలిస్తున్న జేసీ, ఆర్డీఓ డీఎస్పీ



శ్రీకాకుళం రూరల్ మండలంలో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

రణస్థలం/గార/శ్రీకాకుళం రూరల్: రైతులకు అం దిస్తున్న యూరియా అనుమతి లేకుండా పరిశ్రమ లకు తరలిస్తున్నారనే అంశంపై ప్రభుత్వ ఆదే శాలను మేరకు తనిఖీలు నిర్వహించినట్లు జాయిం ట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. రణస్థలం మండలం చిల్లపేట రాజాం గ్రామ సమీపంలో వనం పై ఉడ్ ఇండస్ట్రీస్, మరువా డలోని త్రిమూర్తి ప్యానెల్ ప్రొడక్ట్స్, బంటు పల్లిలోని యునైటెడ్ బ్రూవరీస్ పరిశ్రమలను శ్రీకా కుళం ఆర్డీఓ కె.సాయి ప్రత్యూష, డీఎస్పీ సీహెచ్ వివేకానంద సమక్షంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లైవుడ్‌ను అతి కించే గమ్ తయారీలో, యూబీ పరిశ్రమలో ఆల క్రహాల్ తయారీలో, రసాయనిక పరిశ్రమలో సల్ఫర్ తయారీలో యూరియా వినియోగిస్తారని, ఈ నేపథ్యంలో తనిఖీలు చేపట్టామని అంతా సవ్యంగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో జె.ఆర్.పురం సీఐ ఎం.అవతారం, తహసీల్దార్ సనపల కిరణ్‌కు మార్, ఏవో డి.విజయభాస్కర్ తదితరులు పాల్గొ న్నారు. గార మండలం శ్రీకూర్మంలో ఎరువుల దుకాణాలను విజిలెన్స్ సీఐ డి.వి.వి.సతీష్‌కుమార్ తనిఖీ చేశారు. రికార్డులు సరిచేసే వరకూ అమ్మ కాలు చేపట్టదని ఆదేశించారు. కృత్రిమ కొరత సృ ష్టించేవారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. పరి శీలనలో వ్యవసాయాధికారి దుంపల పద్మావతి, ఏఈవో బి. దుర్గాప్రసాద్, ఎర్రంనాయుడు తదిత రులు పాల్గొన్నారు. శ్రీకాకుళం రూరల్ మండల పరిధిలోని కల్లేపల్లి, శ్రీకాకుళం, తండేవలసలోని పలు ఎరువుల దుకణాల్లోనూ తనిఖీలు నిర్వహిం చారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత



ర్యాలీ నిర్వహిస్తున్న వర్సిటీ వీసీ, సిబ్బంది

ఎచ్చెర్ల: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం నుంచి ఎచ్చెర్ల మండల కేంద్రం వరకు శనివారం స్వచ్ఛాంధ్ర ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వీసీ కె.ఆర్.రజనీ, రెక్టార్ బి.అడ్డయ్య, ప్రిన్సిపాల్స్ ఎం.అనూరాధ, సీహెచ్ రాజశేఖరరావు తదితరులు పాల్గొన్నారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివాస్ కింద రానున్న రోజుల్లో అత్యంత పరిశుభ్రమైన నియోజ కవర్గంగా ఎచ్చెర్లను తీర్చిదిద్దనున్నట్లు ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఎచ్చెర్ల మండల కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌కు అందరి సహకారం అవసరమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొం డు శంకర్ అన్నారు. చాపురం పంచాయతీ డీసీసీబీ కాలనీలో పిచ్చి మొక్కలు తొలగించారు. కార్పొరే షన్ కమిషనర్ ప్రసాదరావు, హెల్త్ అధికారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం క్రైమ్ : ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు పోలీస్‌స్టేషన్లలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ,పీజీ (అటానమస్)కళాశాలలో విద్యా ర్థినులు మొక్కలునాటారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు, జిల్లా రెడ్ క్రాస్ కోఆర్డినేటర్లు రమణ, చైతన్య పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



శ్రీకాకుళం కల్చరల్: స్థానిక గుజరాతిపేటలో ఉత్తరాంధ్ర తిరుమల కొండగా పేరు పొందిన నారాయణ తిరుమల కొండపై వెలసిన వేంక టేశ్వరుని ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అష్టోత్తర శతనామాలతో పూజలు, ప్రత్యేక దర్శనాలు, ఉచిత దర్శ నాల భక్తులతో ఆలయం రద్దీగా మారింది. ఆలయ అర్చకులు గురుగుబెల్లి శ్రీనివా సులు భక్తుల గోత్ర నామాలతో అర్చనలు చేయించారు. చిన్నబ జారులోని దూదివారి వేంకటేశ్వరస్వామి ఆల యంలో స్వామిని పూల మాలలతో అలంకరణ చేశారు. అర్చకులు రేజేటి శ్రీనివాసాచా ర్యులు ఆధ్వర్యంలో అష్టోత్తర శతనామాలతో అర్చనలు జరిగాయి. మొండేటివీధిలోని వేంక టేశ్వర స్వామి దేవాల యంలో అర్చకులు పటా ్నల రామకృష్ణ శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకం గా అలంకరించారు.